# అడగని ప్రశ్న

తేజోవతి

ఇన్‌స్పెక్టర్ రావు బుల్లెట్ స్టార్ట్ చేశాడు. బండి వేగం పుంజుకుని నిర్మానుష్యంగా వున్న రోడ్ల మీద ఎదురులేని మహారాజులా సాగిపోతోంది.

రావు ఎప్పుడూ చాలా గంభీరంగా కనబడతాడు. చామన చాయ, గుబురు మీసాలు, దట్టంగా వుండే కనుబొమ లు, ఏనాడూ నవ్వు కన్పించని పెదాలు. బుల్లెట్ మీద కూర్చుంటే మరింత కర్కోటకంగా కన్పడతాడు.



ఇంటిముందు మోటారు సైకిలు చప్పుడువిని అతడి భార్య సావిత్రి లేచి తలుపు తీసింది.

"ఇంత ఆలస్యమైందేం?" అన్నది.

ప్రతిరోజూ అర్ధరాత్రే వచ్చినా ఆ ప్రశ్న అడక్కమానదు సావిత్రి. దానికి సమాధానం ఆశించడం మానేసి కూడా చాలా రోజులయింది.

గవర్నమెంటు వాటిలో కొన్ని వుద్యోగాలకు పండుగలు, పబ్బాలు, ఆదివారాలు శనివారాలు వుండవని ఆవిడకు తెలుసు. వాళ్ల నాన్న రెవిన్యూ డిపార్టుమెంటులో పని చేశారు గనుక. అయితే రాత్రికీ పగలుకు కూడా తేడా తెలియని డిపార్ట్‌మెంటులు కూడా కొన్ని వుంటాయని పెళ్లయ్యాకనే తెలుసుకుందావిడ.

ఆ ప్రశ్న ఆవిడ ఏ గోడనో అడిగినట్లే లోపలకు వచ్చాడు రావు. యూనిఫాం విప్పి లుంగీ కట్టుకుంటుండగా—

"ఇందాక మీ పెద్దన్నయ్యగారు వచ్చారు...మీకోసం చూసిచూసి యిప్పుడే పడుకున్నట్లున్నారు. లేపమంటారా?" అన్నది.

"వద్దులే పడుకోనీ" అనేసి, "నాకు నీళ్లుతోడు" అన్నాడు.

కొంతకొంత మందికి యింట్లో వాళ్లంతా కూడా నేరస్థుల్లానో లేక తమ క్రింద సలాములుకొట్టే కానిస్టేబుల్స్‌లానో కన్పడతారు. కోపంవస్తే వాళ్లకు అది యిల్లని, అందులో ఆడవాళ్లున్నారని ఏమీ వుండదు. 'అలవాటయిన భాష' అనర్గళంగా వచ్చేస్తుంది.

రావు స్నానంచేసి వచ్చేసరికి టేబిల్‌మీద అన్నీ సర్దిపెట్టి, అతడు రాగానే వడ్డనచేస్తూ, "ప్రతిరోజూ అర్ధరాత్రి తిండి, చల్లారిన పదార్థాలు... పిల్లలందరితో కలిసి కూర్చుని వేడివేడి అన్నంతిని ఎన్నాళ్లయిందో.." అన్నది.


రావు మాట్లాడలేదు. మామూలుగా అయితే, 'నేను వేడివేడి అన్నం తింటూ యింట్లో కూర్చోవాలంటే, నీ కూతురికి పట్టులంగాలు, నీ మెళ్లో ఏడాదికొక కొత్తర కం సొమ్ము ఎలావస్తుంది?' అని ఎదురుప్రశ్న వేశేవాడు.

ఈరోజు ఆ మాటకూడా లేకుండా మౌనంగా పక్కమీద వాలిపొయ్యాడు.

వక్కపొడి తెచ్చి అందించింది సావిత్రి. అందుకుంటున్న రావు ముఖంలో ప్రింపించిన అలసట, వేదన చాయలు చూసి ఆమె మనసు కరిగిపోయింది. వచ్చి పక్కనే మేను వాల్చింది.

అయితే రావుకు మాత్రం పక్కనున్న భార్యతాలూకూ వెచ్చదనం గానీ, డబుల్ కాట్ మంచ ం మీద పరచిన ఫోమ్‌బెడ్ మెత్తదనం గానీ యివేవీ కంటిమీదకు కునుకు తెప్పిస్తున్నట్లు లేదు. తలక్రింద చేతులు పెట్టుకుని దీర్ఘంగా ఆలోచిస్తున్న రావు ముఖంలో ఏదో బాధ...మనసులో ముల్లు గుచ్చుకున్నలాంటి భావన. అది ఎందుకూ ఏమిటి అని చెప్పలేని మూగ ఆవేదన. రావు పదేళ్ల సర్వీసులోనూ చూడని ఘోరంలేదు. ఎన్‌కౌంటర్ పేరు చెప్పి చెట్లకు కట్టి నక్సలైట్లను కాల్చేయవలసి వచ్చినప్పుడు కూడా అతడు చలించలేదు. అసలు అతడికి స్పందించే హృదయమున్న విషయం అతడు మర్చేపొయ్యాడు!...

అయితే ఆయన భార్య సావిత్రి మాత్రం ఆ విషయం మర్చిపోలేదు. ఆయన వుద్యోగంలో చేరిన క్రొత్తల్లో తాము సర్దాగా మాట్లాడుకున్న రోజులు, యింటికి రాగానే స్టేషనులో జరిగిన విషయాలు ముచ్చటించుకుంటూ భోజనాలు ముగించిన రోజులు, స్ట్రిక్టు పోలీసాఫీసరుగా పేరుపొందిన అతడ్ని వశపర్చుకోవాలని చాలామంది పన్నిన పన్నాగాలు తమాషాలు చెప్పుకుంటూ నవ్వుకున్న రోజులు, యిన్నీ గుర్తుకువస్తాయి ఆ మంచం మీద అలా పడుకుంటే ఆవిడకు.



ఆ రోజుల్లో ఆయన నోటినుండి ఒక్క అసభ్యమైన మాటకూడా వినబడని రోజులున్నాయని చెబితే ఎవ్వరూ నమ్మరేమో!...

ఆమంచంమీద అలా మేను వాల్చగానే తమకంతో తనను దగ్గరకు తీసుకుని క్షణంలో నిద్రలోకి జారుతున్న రోజులు గుర్తువచ్చి చిన్నగా నిట్టూర్చింది సావిత్రి.

అయితే ఆ కమ్మని నిద్రను ఆయనకు దూరంచేసిన సంఘటన కూడా ఆమె కళ్లముందు మెదలకపోలేదు.

కొద్దిసంవత్సరాల క్రితం ఊర్లో అమ్మాయిలను ఎత్తుకుపోతున్నారని కలకలం బయలుదేరిన రోజులు...ఉత్సాహవంతుడైన యువకుడైన ఆఫీసరుగా పేరుపొందిన రావును ఆ విషయం మీద స్టేషన్ డ్యూటీక్రింద వేసిన రోజున అతడి ఆనందం వర్ణనాతీతం. అది తన ప్రతిభకు, సిన్సియారిటీకి గీటురాయి అని మురిసిపోతూ వచ్చాడు యింటికి. నెలరోజులు మారువేషాల్లో రకరకాల అవస్థలు పడి చాలా డ్రమెటిక్‌గా ఆ ముఠాను పట్టుకొచ్చిన రోజున సావిత్రి ఎంత గర్వంగా ఎంత ఆనందంగా మురిసిపోయిందో తెలియదు. "ఆ అమ్మాయిలతో వ్యాపారం సాగిస్తున్న ఆ ముఠాకు వెనకాల పెద్ద బలగం వుందిట. అందరూ తొందర పడవద్దన్నారు మా డిపార్టుమెంటులో. యిలాంటి వుడతూపులకు రావు బెదరడు అని చెప్పాను." అని ఆయన అంటుంటే సావిత్రి ఆనందానికి పట్టపగ్గాలు లేవు. కొద్దిరోజుల తర్వాత వెంటనే రమ్మని పై అధికారినుంచి ఫోను వస్తే...'మీకు తప్పకుండా ప్రమోషను వస్తుంది! ఆ విషయం చెప్పడానికి మిమ్మల్ని అభినందించడానికి పిలిపించి వుంటారు' అంటూ సరిగా తినకుండా తొందర చేసి పంపిన రోజు యింకా గుర్తువుంది.

ఆ రోజు ఆయన యింటికి తిరిగి వచ్చినది మొదలు ఆయన పూర్తిగా మారిపొయ్యాడు—'ప్రమోషన్ వచ్చిందా?' అని ఆనందంగా అడుగుతుంటే 'కాదు, ట్రాన్స్‌ఫర్ వచ్చింది' అన్నక్షణం మొదలు యీయన ఆయనేనా అనిపించేంత మార్పు. ఆ మార్పు అన్నివిధాల...ఒకసారి తను మందలించ బోతే అన్నాడాయన.

'అధికారులకు లేని నీతి, న్యాయ వాదులకు న్యాయ నిర్ణేతలకు రాజకీయ నాయకులకు చివరికి నీతిగా వుండాలనుకున్న వాళ్లను దోషులుగా చేసి నిలబెట్టి తమాషా చూస్తున్న గుడ్డి దేముడికి లేని నీతి నీకూ నాకూ ఎందుకు?' అన్నాడు సూటిగా.

ఆ తర్వాత ఎప్పుడూ అడగలేదు సావిత్రి. తను కట్టుకుంటున్న పట్టుచీరలు ఎలా వస్తున్నాయని గానీ... సొంత వూర్లో కట్టిస్తున్న యింటికి మొజాయిక్ ఫ్లోరింగ్ ఎలా వచ్చిందని గానీ... అడగనేలేదు.

సావిత్రి కెందుకో ఒక్కసారిగా భర్తమీద జాలి వేసింది. దగ్గరగా జరిగి చెయ్యివేసింది మీద.

"నిద్రపోలేదా యింకా?" యింతదాకా కళ్లమీద పెట్టుకున్న చేతులు తీస్తూ అడిగాడు.

"లేదు" అన్నది మరింత దగ్గరగా జరిగి చుట్టూ చేతులు వేస్తూ. పెనవేసిన ఆ చేతులు కష్టంలో సుఖంలో కలిమిలో లేమిలో మీకు తోడుంటానని మూగగా తెలియచెయ్యాలని ఆవిడ భావన.

తెల్లవారింది. కాఫీ తాగుతుండగా అన్నాడు రావు అన్నయ్య-"రాత్రి నీకోసం చాలాసేపు చూశాను."

"ఆ—రాత్రి కొంచెం పొద్దుపోయింది వచ్చేసరికి."


"ఆ...ఒక్క రాత్రేమిటి, ప్రతిరోజూ అర్ధరాత్రి దాటితేగానీ యింటికిరారు బావగారూ" టిఫిను ప్లేటు అందిస్తూ ఫిర్యాదుగా అన్నది.

"అంతా బాగున్నారా?" పొడిగా అడిగాడు రావు.

"ఆ..." పొగలు గ్రక్కేవుప్మాను స్పూనుతో తీస్తూ "నీతో పనుండి వచ్చాను" అన్నాడు రావు అన్నయ్య సింహం.

"ఏమిటాపని?" యాథాలాపంగా అడిగాడు.

తాగిన కాఫీ కప్పు తీసుకుని కాన్వెంటు కెళ్లే పిల్లలకు క్యారియర్లు సర్దడానికి వెళ్లిపోయింది సావిత్రి.




హోల్లో పిల్లలు ఆర్డర్లీ చేత సాక్స్ తొడిగించుకునే హడావుడిలో వున్నారు.

"ఈమధ్య ఒక మర్డరు జరిగిందిటగా?"

"మర్డర్లు, దొంగతనాలు, ఛీటింగులు వగైరా మామూలేగా."

"అది కాదు...రెండు మూడు రోజుల క్రితం భర్తను హత్యచేసిన నేరంమోపి ఒకామెను అరెస్టు చేశారటగా?"

ఉలిక్కిపడ్డాడు రావు. రాత్రినుంచి ఏ మూగ బాధను మర్చిపోవాలని ప్రయత్నిస్తున్నాడో అదే మళ్లీ కలుక్కుమనేసరికి, "నీకెలా తెలుసు?" అన్నాడు ఆశ్చర్యంగా.

"వాళ్ళబ్బాయి వచ్చి చెప్పాడులే."

"వాళ్లబ్బాయి!...వాళ్లబ్బాయి నీకు తెలిసే అవకాశం?"

మాటమధ్యలో అడ్డంవచ్చి "ఎలా తెలుసో తర్వాత చెబుతాను—ముందు యీ విషయం చెప్పు. ఆవిడ మీ పోలీసు స్టేషనులోనే వుందా?" నిలేసినట్లు అడిగాడు.

"ప్రస్తుతం...యిక్కడ లేదు" అప్రయత్నంగా అనేసి నాలుక్కొరుచుకున్నాడు. రెండు రోజులుగా జరుగుతున్న దారుణాలు కళ్లముందు మెదిలినయి...ఇలాంటివి చూసి చలించడం కూడా యిదే మొదటిసారేమో...అయినా బయటపడకుండా, "ఆ బ్రోతల్ హౌస్ నడుపుతున్న దాని సంగతేనా?"

"బ్రోతల్ హౌస్ నడుపుతున్నది ఆవిడ కాదు. ఆమె భర్త. అదిసరే ముందు ఆమెను చూడాలి. పోదాంపద...."

"ఆ మనిషితో నీకేమిటి పని?"

"వివరాలు తర్వాత చెప్తాను. ముందు యూనిఫాం వేసుకు బయలుదేరు. రౌరవాది నరకాలకు మారు పేర్లయిన మీ పోలీసు స్టేషన్లనుంచి ముందు ఆవిడను బయటికి తీసుకురావాలి. నీ యిష్టం-టిఫిను తిని బయలు దేరుతావో మళ్లీ వచ్చి తింటావో, నేను రెండు నిమిషాల్లో రెడీ అవుతాను."

రావు క్రూరుడే కావచ్చు. చండశాసనుడే కావచ్చు. పరమ కిరాతకుడే కావచ్చు. కానీ పెద్దన్నగారిని ధిక్కరించేస్థాయికి చేరుకోలేదు. అందుకే మారు మాట్లాడకుండా డ్రెస్ వేసుకుని బుల్లెట్ బయటికి తీశాడు.

ఇలాంటి వాళ్లను ఒకచోటినుండి యింకో స్టేషనుకు పిల్లి పిల్లలా మారుస్తారని క్రిమినల్ సైడు లాయర్ అయిన సింహానికి తెలియనిదికాదు. అయితే తమ్ముడు తల్చుకుంటే ఏ స్టేషనులో వుందో తెలియడమూ కష్టం కాదు అని అతడికి తెలుసు.

వాళ్లు వెళ్లేసరికి పిచ్చిదానిలా పడివుంది ఆవిడ కటకటాల వెనక. జుట్టంతా చెదిరిపోయి, బట్టలు చినిగి పేలికల్లా వేళ్లాడుతున్నాయి. కటకటాలు తెరిచి లోపలికి మనిషి ప్రవేశించగానే చివాలున లేచి కూర్చుని గడగడా వణుకుతోంది.

అయితే కాకీ బట్టల్లో వున్న రావు పక్కన తెల్లబట్టల్లో వున్న సింహాన్ను చూడగానే,

"అయ్యా నన్ను రక్షించండయ్యా, నాకేమీ తెలియదు. నేనేం ఎరగను బాబూ... మీరు దేముడిలా వచ్చారు...నన్నిక్కడినుండి తప్పించండి" అంటూ కాళ్లకు చుట్టుకుపోయింది.

అన్న కళ్లల్లో నీళ్లు తిరగడం చూసిన రావు చకితుడయ్యాడు. "లేమ్మా...నీకొచ్చిన భయమేమీ లేదు...లే" అన్నాడు సింహం.

కాళ్లు వదలలేదావిడ యింకా...

"అయ్యా...చూడయ్యా...వాడు దుర్మార్గుడే కావచ్చు...తాగొచ్చి నన్ను చావగొడితే కొట్టచ్చు. అంత మాత్రాన నా మొగుడ్ని నేను చంపుకుంటానా బాబూ..." వెక్కి వెక్కి ఏడుస్తోందావిడ.

"చూడండి బాబూ నా మొగుడికి విషం పెట్టి నేనే చంపానని ఒప్పుకోమని...వొప్పుకోమని...నన్ను...నన్ను నానా యాతనలు పెడుతున్నారు బాబూ. రెండు రోజులయి గుక్కెడు మంచినీళ్లు కూడా యివ్వలేదు."

రావు వైపు చూశాడు సింహం. మౌనంగా మంచినీళ్లు తెప్పించి యిచ్చాడు రావు.

మంచినీళ్లు తాగాక ప్రాణం వచ్చింది కాబోలు, యిన్నాళ్లకు తన మొర ఆలకించేవాడు దొరికాడన్న ఆతృత కావచ్చు, గబగబా చినిగిన రవిక తొలగించి, "చూడు బాబూ నా రొమ్ముల మీద ఎలా కాల్చారో...పదిమంది...పదిమంది కలిసి...నన్ను..." ఆ పైన మాటరాక భోరున ఏడ్చిందావిడ.

సింహం రావువైపు చూశాడు...కళ్ల నిప్పులు కురవడమంటే ఏమిటో అప్పుడే అర్థమైంది రావుకు. ఆ కళ్లల్లోని వుగ్రతను చూసి నరరూప రాక్షసుడనిపించుకున్న రావే వణికి పొయ్యాడు. ఈ దారుణంలో తనకు భాగం లేదన్నట్లు మౌనంగా తలతిప్పాడు.

"స్టేషనులో ఆడపోలీసులు లేరా?" కటువుగా అడిగాడు సింహం రావును.

"అమ్మో...వాళ్లే...వాళ్ల సివంగులు బాబో...సివంగులు.... వాళ్లు నన్ను...నన్ను..." అంటూ ఒక్కసారిగా ముడుచుకుపోయి భయంతో, హిస్టీరికల్‌గా ఏడవడం మొదలుపెట్టిందావిడ.

"హు...తెలివితేటలతో చాకచక్యంతో నేరస్థులను పట్టుకోలేని అసమర్థులై యీ థర్డ్ డిగ్రీ మెథడ్స్‌కు దిగిన మీ అసమర్థపు బ్రతుక్కు తలలు వంచుకోవాలిరా, తలలు వంచుకోవాలి" అన్నాడు యింగ్లీషులో చాలా ఆవేశంగా.

రావు మాట్లాడలేదు...

"కండిషను ప్రికేరియస్‌గా వుంటే ముందు ఏ డాక్టరు చేతనో ట్రీట్‌మెంట్ యిప్పించు. ఆ ఎఫ్.ఐ.ఆర్. (ఫస్ట్ యిన్‌ఫర్‌మేషను రిపోర్టు) రాసేటప్పుడు అవకతవకలు చెయ్యకుండా జాగ్రత్తగా రాయి...బెయిలు సంగతి నేను చూసుకుంటాను" అన్నాడు.

ఆమెను హాస్పిటల్లో చేర్పించి పరిస్థితి కొంచెం మెరుగుపడగానే యింటికి వచ్చి కుర్చీలో వాలిపోతున్న అన్నతో అన్నాడు, "ఇందాకటి నుంచి ఒక విషయం నాకర్థం కావటంలేదు" అని.

"అదేమిటట?"

"అదే ఒక బ్రోతల్ హౌస్ మనిషిపట్ల యింత శ్రద్ధ తీసుకుని, యింత బాధ పడుతుంటే...ఆ మనిషితో...ఆ మనిషితో అంత సంబంధం ఏమిటా!?" అని.

ఇందాకటి సింహం తనమీద మోయిస్తున్న అధికారానికి ప్రతీకారం తీసుకోవాలని వేసిన ప్రశ్న యిది.

నిప్పుకణికల్లా మెరిశాయి సింహం కళ్లు. తనతో పోరాడవచ్చే ఏనుగు కుంభస్థలం మీద పంజా విసిరేటప్పుడు మెరిసే సింహం కళ్లలానే మెరిసినయి.

"ఆ మనిషితో సంబంధమా!...ఒకటి...ఆవిడ నిర్దోషి. ఆ విషయం నాకు తెలుసు. రెండు...ఆ మనిషితో నాకున్న సంబంధం-" రావు కళ్లల్లోకి సూటిగా చూశాడు. అవి అగ్ని బాణాల్లా వున్నాయి.

"నాకు సంబంధం ఏమన్నావుంటె...అది నాకూ ఆవిడకూ కాదు...నీకూ ఆవిడకూ వుండాలి."

"అన్నయ్యా!!"

"అవును ఇది చూసుకో" జేబులో వున్న ఫోటోతీసి విస్సిరి కొట్టాడు రావు ముందుకు.

ఫోటో తీసిన రావు ఆశ్చర్యపోతూ "ఏమిటిది అన్నయ్యా" అన్నాడు అయోమయంగా.

జవాబుగా సింహం చెప్పిన విషయం విన్న రావు పిడుగు పడ్డట్టుకుప్పలా కూలిపొయ్యాడు పక్కనున్న కుర్చీలో. తడి కళ్లముందు సిగరెట్టు వాతలతో బొబ్బలెక్కిన ఆమె వక్షస్థలం కన్పించింది వెక్కిరించినట్లు. కళ్లు గట్టిగా మూసుకుని తల పట్టుకు కూర్చుండి పొయ్యాడు.

***  ***  ***  ***

మధ్యాహ్నం రెండు గంటల సమయం. అప్పుడే భోజనానికని లేస్తున్న రావు ఫోను మ్రోగడంతో విసుగ్గా అందుకున్నాడు.

ఫోనులో అవతలి వాడి గొంతు వినగానే ఆ విసుగు కన్పడకుండా సర్దుకుని, "ఏమిటి సర్ చెప్పండి..." అన్నాడు మర్యాదగా.

"మాడు...యీమధ్య...దే...మొగుడ్ని చంపింది ఆ బ్రోతల్ హౌస్‌ది..."

రావు ముఖం జేగురించింది ఒక్క సారిగా.

"సర్ చిన్న పొరబాటు......ఒక వ్యక్తి హత్య చెయ్యబడ్డాడు. ఆ పరిస్థితులనుబట్టి అనుమానించ దగిన వాళ్లనందరినీ అరెస్టుచేశాము. అంతే. ఆవిడ చంపిందీ లేనిదీ తేల్చవలసిన వాళ్లు కోర్టువారు. కోర్టులో నేరం నిరూపించబడే వరకూ అందరూ అనుమానితులే తప్ప దోషులని ఎవ్వరినీ అనలేము" అన్నాడు.

"నాకిప్పుడీ లీగల్ టర్మ్స్, డెఫినిషన్సు కాదు కావలసింది. మీరు అసలు నేరస్థురాలిని వదిలేసి వేరెవరినో అనవసరంగా అరెస్టు చేశారని తెలిసింది. వాళ్లను అర్జంటుగా వదిలెయ్యండి."

"అదే చెబుతున్నాను. వీరిలో అసలు నేరస్థులెవరో కొసరు నేరస్థులెవరో నిర్ణయించడానికి కోర్టువారున్నారు. మా పనల్లా అనుమానించడానికి ఆస్కారమున్న వాళ్లనందర్నీ బంధించడం, తగిన సాక్ష్యాధారాలు సేకరించడం".

ఇంతక్రితం వరకూ వినవచ్చిన మర్యాద యిప్పుడు మాయమైంది రావు గొంతులో. ఆ బ్రెయిన్ చురుకుగా పని చెయ్యడం మొదలుపెట్టింది.

"మిస్టర్ రావ్...యిదో చెబ్తున్నాను. నువ్వు అనవసరంగా అరెస్టు చేశావ్. చూడు నామాట మీద వాళ్లను వదిలెయ్. నీకష్టం వుంచుకోరులే." దాని అర్థం అర్థమైన రావు ముఖం కందగడ్డలా మారిపోయింది. ఫోను పట్టుకున్నా ఆ చేతులు బిగిసుకున్నాయి.

"అన్నట్లు...చూడు...మీరు సీజ్ చేసిన ఆ 'ఎగ్జిబిట్స్'లో...ఫలనాదాన్ని..."

"సారీ సర్"- నిక్కచ్చిగా వుంది జవాబు.

"మిస్టర్ రావ్ నా సంగతి నీకు పూర్తిగా తెలిసినట్లులేదు. నాకున్న యిన్‌ఫ్లుయన్స్‌తో...ఏమన్నా చెయ్యగలను. గొడ్డలిదాకా ఎందుకని చెబ్తున్నాను. నేను చెప్పినట్లు వినకపోతే యూ విల్ లిజన్‌టు ది మ్యూజిక్ ఆఫ్."

అతడి వాక్యం పూర్తికాకముందే, "ఏజ్ యూ ప్లీజ్" అనేసి ఫోను క్రేడిల్‌మీద పడేసి విసురుగా లేచాడు రావు.

***  ***  ***  ***

కొద్దిరోజులు గడిచాయి.

ఆరోజు కొంచెం పెందలాడే యింటికి వచ్చాడు రావు. సావిత్రి పిల్లలు సినిమాకు వెళ్లారు కనుక యిల్లంతా నిశ్శబ్దంగా వుంది. బండికి స్టాండు వేసి లోపలకు వచ్చేసరికి ఏడెనిమిది మంది పత్రికా విలేకరులు కూర్చుని వున్నారు.

ఆరోజు ప్రొద్దునే వచ్చిన సింహం రావును చూడగానే "నీ కోసం వచ్చారుట" అనేసి లోపలికి వెళ్లిపొయ్యాడు.

"హల్లో...ఏమిటి విశేషం?" అన్నాడు. వాళ్లలో ఒకళ్లిద్దరు అతడికి తెల్సిన వాళ్లే.

"మీతో యింటర్వ్యూ చేద్దామని!"

క్షణం పాటు గుండె గబగబా కొట్టుకుంది రావుకి. హాస్పిటల్లో వుండగా వాళ్లెవరో తెల్సుకున్న ఆవిడ...తనకు జరిగిన ఘోరం ఎవ్వరికీ చెప్పనన్నది.


తలనొప్పి లెన్నెన్నో



చికిత్స ఒకటి!

అనాసిన్

దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో.




భారతదేశపు నం. 1 నొప్పిని నివారించే ఔషధం

* Licensed user of T.M.: Geoffrey Manners & Co. Ltd.   GM-1-84 TL

ఇప్పుడు కాని చెప్పిందా?...ఆలోచిస్తూనే,"నాతో యింటర్వ్యూనా! నేను మినిస్టర్ని కాదు. రాజకీయ నాయకుడ్నికాదు. అంతకంటే ప్రెస్ మీట్ అరేంజి చేయించుకునే పెద్ద అధికారినీ కాను'' అన్నాడు రాని నవ్వు తెచ్చుకుంటూ.

''ప్రెస్‌మీట్ రెండు రకాల్లెండి. పిలిస్తే వచ్చేవి, వద్దన్నా వెంటబడేవి. ఇది రెండోరకం. ఇబ్బంది పెడ్తుంటే క్షమించాలి.''

"ఇబ్బందా...! దాచవలసిన ఫాక్ట్స్ వున్నవాళ్లు యిబ్బంది పడ్తారేమో! నాకేం ఫర్వాలేదు. అడగండి'' కుర్చీ దగ్గరగా జరుపుకుని కూర్చుని సిగరెట్ పాక్ ఓపెన్ చేసి వాళ్లకు ఆఫర్ చేశాడు. తర్వాత తను తాపీగా ఒకటి వెలిగించుకుంటూ ''అడగండి'' అన్నాడు.

వాళ్లల్లో ఒకతడు గొంతు సవరించుకున్నాడు హడావుడిగా. ''ఈ మధ్య జరిగిన హత్య కేసులో మీరు దోషులను దాచేశారని, నిర్దోషులను నిర్బంధంలో వుంచాలని, సాక్ష్యాధారాలు మటుమాయం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని మాకు రిపోర్టులు వచ్చాయి.''

క్షణంలో అర్థమైంది రావుకు...సిగరెట్ దమ్ములాగి రింగులుగా వదులుతూ ''యీ రిపోర్టు మీ కెవరిచ్చారో గానీ...యిందులో మొదటిది దోషులను దాచెయ్యడం...నిర్దోషులను బంధించడం. అవునా...అయితే దోషులూ నిర్దోషులూ నిర్ణయించవలసిన వాళ్లం మేముకామని మీకు తెలుసు. అనుమానితులను బంధిస్తాం. అయితే అలాంటి వారికి కోర్టువారు బెయిలు గ్రాంటు చేస్తే దాన్ని దాచెయ్యడమని మీరంటే...లేక ఏం చెప్పమంటారు?''

''అయితే హాస్పిటల్‌లో వున్న వారికి పోలీసు ప్రొటెక్షను యివ్వడం....ఎవ్వరినీ పోనివ్వక పోవడం అది ఎక్స్‌ట్రా కేర్ తీసుకోడం కాదా?'' మరొకరి ప్రశ్న.


''హాస్పిటల్లో వున్నవాళ్ల తమ ప్రాణాలకు ముప్పువచ్చే ప్రమాదం వుందని నిజం బైట పడకుండా చెయ్యడానికి ఏమన్నా చెయ్యవచ్చని భయపడుతున్నప్పుడు వాళ్లకు రక్షణ కల్పించడం మా విధి; కాదంటారా?''

రావు గుండెల్లో లావా రగుల్కుంటున్నది. దీనికి కారకులెవరో తెలిసిపోయింది. తానువింటానని హెచ్చరించిన పెద్దమనిషి తాలూకూ 'మ్యూజిక్'లో యిది మొదటి చరణం కావచ్చు.

''అలాకాదు రావుగారూ. చూడండి ఆమె బ్రోతల్ హౌస్ మనిషి...ఆమెతో మీకు అక్రమసంబంధం వుందనీ...అందుకే...''

ఒక విలేకరి అడుగుతున్న ప్రశ్న పూర్తి కాలేదు.

''షటప్'' అంటూ సింహంలా లేచాడు రావు. లావా ఒక్కసారిగా పొంగింది. ఆ విలేకరి చెంప ఛెడీలుమంది.




ఒక్కసారిగా టెన్షను వచ్చేసింది.

''జర్నలిస్టుమీద చెయ్యి చేసుకున్నావ్. నీ అంతు తేల్చకుండా వూరుకోము. నీగురించి మాకు సమాచారం అందింది. నువ్వు మీ వూర్లో కట్టిస్తున్న భవంతికి యిటుకలు ఎక్కడినుంచి వస్తున్నయ్యో, సిమెంటు ఎక్కడినుంచి సరఫరా అవుతున్నదో-'' చెంప తడుముకుంటూ అన్నాడు విలేకరి.

''ఆపు'' గర్జించినట్లే అన్నాడు రావు. ''జర్నలిజం అంటే బ్లాక్ మెయిలింగ్ కాదు. జర్నలిజం అంటే నిజాన్ని బయటకు తేవడం, నీతిని కాపాడ్డం. కొందరు ద్రోహులు తాము చేసిన దుర్మార్గం యింకోళ్ల మీదకు నెట్టి, తాము తప్పించుకోవాలని చూస్తూంటే వాళ్లకు పావులుగా వుపయోగపడ్డం కాదు. వాళ్లను పట్టి యివ్వడంలో సాయపడ్డా.

''నా యింటికి వచ్చే యిటుకల్నీ, సిమెంటును యీరోజులెక్క పెట్టిన వాళ్లు ఒకనాడు నేను స్ట్రిక్ట్ ఆఫీసర్‌గా స్మగ్లర్స్ ముఠాను పట్టుకున్న నేరానికి తలవాచేలా చివాట్లు తిని వార్నింగు అందుకున్న రోజున మీరేమయ్యారు?''

''ఒకరోజు అమ్మాయిలను ఎత్తుకుపోయి వ్యాపారం చేస్తున్నారంటే, 'అందులో పెద్దల హస్తం వుంది జాగ్రత్త' అని మిత్రులు హెచ్చరిస్తుంటే లక్ష్యపెట్టకుండా నెలరోజులు నానా తంటాలుపడి ఆ ముఠాను పట్టుకున్న నేరానికి కటకటాల వెనకాల వుండాల్సిన నాయకురాలుపై అధికారుల ఆంతరంగిక మందిరంలో కాళ్లూపుతూ విలాసంగా కూర్చుని వుంటే-దోషులను పట్టుకున్న నేరానికి దోషిగా తలవంచుకుని నేను నిలబడి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు అందుకోవలసి వచ్చిన రోజున ఏమయ్యారు మీరు? పెద్దలిచ్చే పెద్దపెద్ద పార్టీలను ఎంజాయ్ చేస్తూ నిరపరాధులు నిజాయితీ పరులు అయిన చిన్నవాళ్లను గురించి పట్టించుకునే టైము పోయిందా మీకు?''

శివం పట్టినవాడిలా వూగిపోతున్నాడు రావు.

ఇంతలో వచ్చాడు సింహం బయటకు.''తమ్ముడూ'' అన్నాడు.

రావు చప్పున ఆగిపొయ్యాడు. మిగతావాళ్లు ఆశ్చర్యంగా చూశారు.

''సారీ యిందాక నేనెవరో మీకు పరిచయం చేసుకోలేదు. నాపేరు నరసింహం. ప్రక్కవూరు. లాయర్ ఆఫ్ క్రిమినల్ సైడ్. చూడండి, ఆవేశాలు ఎవరినీ ఎటూ తీసుకుపోవు. ఇప్పుడడగండి మీరడగవలసిన ప్రశ్నలేవో''- చాలా నింపాదిగా అన్నాడు.



"ఇప్పటిలాగే ఇంక ముందుకూడా ఎవరికంటా పడ కూడదు" అనుకుంది తృప్తిగా.

అయితే అంతకన్న పైనించి, అంతకన్న చిక్కటి గుబుర్లోంచి చింత నిప్పుల్లాంటి రెండు కళ్ళు తీక్షణంగా ఆమెనే చూస్తున్నాయని మాత్రం ఆమెకి తెలియదు. తెలిస్తే అంత ఎత్తునించి అనాలోచితంగా ఒక్కసారి కిందికి దూకేసేదే.

** ** **

గదిలో మదన్ విసురుగా పచార్లు చేస్తున్నాడు. అతనికి తపతి తన ఇంటి తలుపు తట్టడం, తను ఆమెకి నీతులు చెప్పబోవడం ఎవరో శపించినట్లు తపతిని ఎత్తుకుపోవడం, అంతా కలలోలా కనిపిస్తోంది.

తపతిని ఎవరు ఎందుకు తీసికెళ్ళారు, ఎప్పుడు విడిచిపెడతారు - అంతా అగమ్యగోచరంగా ఉంది.

ఎన్ని అవాంతరాలొచ్చినా ఆమెని వెతికి పట్టు కోవాలనిపించింది. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ ఆమె దొరుకుతుందన్న ఆశ పూర్తిగా అడుగంటిపోతోంది.

ఇదిగాక ఈ సర్వాంతర్యామి గొడవ ఒకటి. ఆరోజు ఫోన్‌లో అతనికోరిక విన్నాక తన పై ప్రాణాలు పైనే పోయాయి. ఏంచెయ్యాలో అర్థం కాలేదు. మళ్ళీ అతను ఎక్కడ ఫోన్ చేస్తాడో అని హడిలిపోతున్నాడు.

అక్కడికీ ఇంటివారి పాపకి చెప్పాడు తనకి ఫోన్ వస్తే ఇంట్లో లేదని చెప్పమని. అలాగే చెప్పింది కూడా ఒకటి రెండుసార్లు.

కానీ ఎన్నాళ్ళిలా?

తపతి జాడ కావాలంటే అతను అడిగింది ఇవ్వాలి... కానీ తనెలా ఇవ్వగలడు? అయినా అది తన ఒక్కడి చేతిలోనా ఉందా?

అయితే ఏం చెయ్యాలి? ..తపతిని వెతుకుతూనే వుండాలి- అతనడిగింది ఇవ్వకూడదు. అయినా అతనికి అవన్నీ ఎలా తెలుసు.

నిజంగా సర్వాంతర్యామేనేమో? తన ఆలోచనకి తనకే నవ్వొచ్చింది మదన్‌కి.

ఇవన్నీ అటుంచి చంద్రిని గురించి రావులు మరీ బెంగపడిపోతున్నాడు.

మతిపోయేలా ఉందతనికి.

ఇంతలో రావులు వచ్చాడక్కడికి.

అతని మొహం పీక్కుపోయింది.

"ఏం రావులూ?" నవ్వు బలవంతంగా తెచ్చు కుంటూ అన్నాడు మదన్.

"బాబుగారు రమ్మంటున్నారు బాబూ" అన్నా డతను. మదన్ మౌనంగా వెళ్ళాడు.

"మిష్టర్ మదన్ మీకు ఫోన్" అన్నాడు ఇంటాయన ఫోన్ అతని కందించి.

మదన్ గుండె క్షణం ఆగింది.

"మీరు మాట్లాడుతూండండి నేను స్నానాని కెళ్ళాలి" అంటూ వెళ్ళిపోయాడు ఇంటాయన.

ఫోన్ స్థిరంగా పట్టుకుని,

" హలో " అన్నాడు మదన్.

అతని గొంతులోని ఒణుకు అతనికే స్పష్టంగా వినిపిస్తోంది.

"హలో నేను"- అవతలిగొంతు నవ్వుగా నవ్వింది.

"నేనంటే?" బింకంగా అన్నాడు మదన్.




"సర్వాంతర్యామిని."

"ఏమిటి?"

"నీకోసం ఎన్నిసార్లు ఫోన్‌చెయ్యాలి?"

"ఎన్నిసార్లు చేశారు?"

"చాలాసార్లు"

"నేను ఇంట్లో ఉండడంలేదు."

"అబద్ధం నువ్వు ఇంట్లోనే ఉన్నావ్. లేదని చెప్పిం చావ్!" కంగుమంది అతని గొంతు.

"నిజంగానే నేను పనిమీద బైట తిరుగుతున్నాను" నమ్మకంగా అన్నాడు మదన్.

"హరికథ చెప్పకు! ... నేను సర్వాంతర్యామినన్న విషయం మర్చిపోతే ఎలా? నువ్వు ప్రతినిమిషం చేసే పన్లన్నీ నాకు తెలుసు. చెప్పమంటావా?" సవాల్ చేశాడతను.

"ఒద్దులెండి."

"ఏం? భయమా?"

" ... ... ... "

"నువ్వుకొకటిచెప్తాను.."

ఈసారి మాట్లాడలేదు మదన్.

"మీ పనిపిల్ల చంద్రి ఏమైందో, ఎలా మాయమైందో చెప్పమంటావా?"

మదన్ గుండె ఆగింది.

"చంద్రి విషయం మీకు తెలుసా?" అన్నాడు ఆదుర్దాగా.

"ఆ ఇంకా చాలా తెలుసు చెప్పమంటావా?" న్నాడతను.

"ఒద్దొద్దు."

"అయితే సరే అసలు విషయానికొద్దాం. నా కోరిక ఎప్పుడు తీరుస్తావ్?"

"అదే ఆలోచిస్తున్నాను."

" ఏమని - ఎలా ఎగ్గొడదామనా? " వ్యంగ్యంగా అన్నాడతను.

"ఉహూ!"

"నేనివ్వలేనని చెప్పరాదూ?"

" ... ... ... "

"ఇప్పటికైనా మించిపోయింది లేదు నీకు నీ ప్రేయసి తపతి కావాలా ఒద్దా?"

"కావాలి" గభాల్న అన్నాడు మదన్.

"మరి దానికొక్కాస్త ధైర్యం చెయ్యాలి నువ్వు."

"అలాగే కానీ నాక్కాస్త టైమ్‌కావాలి" మెల్లగా అన్నాడు మదన్.

"సరే ఎన్నాళ్ళు టైమ్‌కావాలి?"

"చెప్తాను. మీ ఫోన్ నెంబర్ ఇవ్వండి" యధాలా పంగా అడిగినట్లు అడిగాడు మదన్.

"అతను పెద్దగా నవ్వాడు.

"ఫోన్ నెంబరెందుకు?"

"నేను ఎప్పుడు ఇచ్చేది ఫోన్‌చేసి చెప్తాను" అన్నాడు మదన్.

"నీ కంత శ్రమక్కర్లేదు... నేనే చేసి కనుక్కుం టాను మధ్యమధ్య."

"కానీ, ఇది నా స్వంత ఫోన్ కాదని మీకు తెలుసుగా?.."

"ఆ - అయితే?"

"అలాంటపుడు క్షణక్షణానికీ వీళ్ళకి ఫోన్ చేస్తే వీళ్ళని ఇబ్బంది పెట్టిన వాళ్ళం అవుతాం" అది నాకు ఇష్టం వుండదు.

"పోనీ మరో నెంబర్ నువ్వే చెప్పు."

"నాకు ఉద్యోగం సద్యోగం లేదు - నాకు ఏం ఫోన్లొస్తాయి"

"ఉద్యోగం లేదు అయితేమాత్రమేం మహరాజుని. అదంతా ఎందుకులే. అవసరాన్నిబట్టి నేనే మెసేజ్ అందజేస్తాను" అన్నాడతను కాస్త విసుగ్గా.

"అలాగే."

"ఒక్కమాట మీ పనిపిల్ల తండ్రికి చెప్పు పాపం చాలా ఆతృతగా కూతురికోసం ఎదురుచూస్తున్నాడు " జాలిగా అన్నాడతను.

"ఏమిటి" తడారిపోతున్న గొంతుతో అన్నాడు మదన్.

"చంద్రి కులాసాగా ఉందని."

"చంద్రి కులాసాగా వుందా? ఎక్కడ?" గభాల్న అన్నాడు మదన్.

"మా దగ్గరే" - నవ్వాడతను.

"మీదగ్గరా?"

మదన్ మొహం తెల్లగా పాలిపోయింది.

"ఎస్. నాదగ్గరే" పెళ్ళున మళ్ళీ నవ్వాడు అతను.

"కానీ.."

"కానీ లేదు అణా లేదు" అంటూ ఫోన్ పెట్టేశాడతను.

డిస్కనెక్ట్ అయిన ఫోన్‌కేసి చూస్తూ తన వోట్నించి వచ్చిన చంద్రిపేరు విని ఆత్రుతగా వివరాల కోసం ఎదురుచూస్తున్న రావుల్ని చూసి తడబడిపోయాడు మదన్.

(సశేషం)

